రాగం: అభోగి

తాళం: ఆది

మనుజుడై పుట్టి మనుజుని సేవించి
అనుదినమును దుఃఖమందనేలా

1. జుట్టెడుగడుపుకై చొరనిచోట్లు చొచ్చి
పట్టెడుగూటికై బతిమాలి
పుట్టినచోటికే పొరలి మనసుపెట్టి
వట్టిలంపటము వదలనేరడు గాన

2. అందరిలో బుట్టి అందరిలో బెరి
గందరిరూపములటు దానై
అందమైనశ్రీవేంకటాద్రీశు సేవించి
అందరానిపదమందె నటుగాన